@netifocusnews @focustv www.netifocusnews.com

TS-18-0006625

FOCUS TELUGU TV అనునిత్యం - ప్రజాపక్షం

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

COMPLIMENTARY COPY

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | శుక్రవారం, 20 అక్టోబర్ 2023 | సంపుటి: 01 | సంచిక : 24 | పేజీలు: 04



## కరప్షన్‌కు కేరాఫ్ కాంగ్రెస్

- నమ్మి ఓటేస్తే కర్ణాటక ప్రజలను నట్టేట ముంచారు
- తెలంగాణకు కాంగ్రెస్ గాడ్సెను నమ్ముకుంది
- పదేళ్లుగా గిరిజన యూనివర్సిటీలపై రాహుల్ ఎందుకు నోరెత్తలేదు
- కాంగ్రెస్ మాటలకు బోల్తా కొట్టే వారు తెలంగాణలో లేరు
- వైఫల్యాల కాంగ్రెస్‌ను ఎవరూ విశ్వసించరు
- ట్విట్టర్ వేదికగా కాంగ్రెస్‌పై నిప్పులు చెలరేగిన మంత్రి కేటీఆర్

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్19:

నమ్మి ఓటేసిన కర్ణాటక ప్రజలను నట్టేట ముంచి తెలంగాణలో నాటకాలకు తెరతీస్తే నమ్మేదెవరని మంత్రి కేటీఆర్ అన్నారు. కరప్షన్‌కు కేరాఫ్ కాంగ్రెస్ పార్టీ అని.. కమిషన్ల కోసం కాంట్రాక్టర్లకు నిత్యం వేధిస్తున్నారని, ఇక్కడికొచ్చి నీతి వాక్యాలు వల్లెవేస్తున్నారా అని రాహుల్ గాంధీపై ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ మిగతా 2లో..





## తెలంగాణలో రాబోయేది ప్రజా సర్కార్

- ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే బాధ్యత నాది
- తెలంగాణ ఇచ్చి పదేళ్లయినా న్యాయం జరగలేదు
- కెసిఆర్ దొరహంకారంతో ప్రజలకు తప్పని పాట్లు
- ధరణితో ప్రజల భూములు లాగేసుకున్నారు
- కాళేశ్వరంతో అవినీతి పరాకాష్టకు చేరింది
- కేసీఆర్, మోడీ ఇద్దరూ ఒక్కటేనన్న రాహుల్
- పెద్దపల్లి సభలో కేసీఆర్‌పై రాహుల్ విమర్శలు

నేటి ఫోకస్ న్యూస్, పెద్దపల్లి-అక్టోబర్19:

తెలంగాణ ఇచ్చి పదేళ్లయినా ఇక్కడి ప్రజల్లో మార్పు రాలేదని, దొరల పాలన కారణంగానే ప్రజల స్థితిగతులు మారలేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని, ఇక్కడి భూములు ముంచి, ఇక్కడి భూములను లాక్కున్నారని మండిపడ్డారు. అయినా ఇక్కడి ప్రజలకు ఎలాంటి ప్రయోజనం మిగతా 2లో..





## రాహుల్ పర్యటనలో అపశృతి

- ర్యాలీలో స్కూటీ అదుపుతప్పి కిందపడ్డ కొండా సురేఖ
- సురేఖకు తీవ్ర గాయాలు

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్19:

మాజీ మంత్రి కొండా సురేఖ రాహుల్ గాంధీ పర్యటనలో తీవ్ర గాయాలపాలయ్యారు. పెద్ద ప్రమాదం తప్పి మిగతా 2లో..

## తెలంగాణలో జనసేనకి 10 సీట్లు ఆఫర్?

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్19:

రానున్న తెలంగాణ సార్వత్రిక ఎన్నికల పోరులో ఊహించని మలుపులు చోటు చేసుకుంటున్నాయి. నిన్న మొన్నటి వరకు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో మాకు ఏ పార్టీతో కూడా పొత్తు మిగతా 2లో..



## రాహుల్‌గాంధీ మాటలకు ప్రజలు నవ్వుకుంటున్నారు

- ఎవరో రాసిన స్క్రిప్టును చదువుతున్న రాహుల్
- రేవంత్‌రెడ్డి పక్కా తెలంగాణ వ్యతిరేకి
- విభజన హామీలపై రాహుల్ ఏనాడైనా మాట్లాడారా?: ఎమ్మెల్సీ కవిత

నేటి ఫోకస్ న్యూస్, నిజామాబాద్-అక్టోబర్19:

రాహుల్ గాంధీ మాటలు విని తెలంగాణ ప్రజలు నవ్వుకుంటున్నారని ఎమ్మెల్సీ కవిత ఎద్దేవా చేశారు. ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్‌ను రాహుల్ చదువుతున్నారని విమర్శించారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ ప్రాజెక్టుల ఖర్చు రూ.లక్ష కోట్ల లోపే ఉంటుందని, అలాంటప్పుడు లక్ష కోట్ల అవినీతి జరిగిందని రాహుల్ ఎలా అంటారని ప్రశ్నించారు. ఆర్మూర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి జీవన్ రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. ఆర్మూర్ నియోజకవర్గంలో 365 రోజుల పాటు చెరువులు కళకళలాడుతున్నాయని చెప్పారు. రైతులంటే కాంగ్రెస్ పార్టీకి చిన్నచూపని విమర్శించారు. ధరణిని బంగాళాఖాతంలో పడేస్తే రైతుబంధు మిగతా 2లో..



## రేవంత్‌రెడ్డి ఓ 420

- నువ్వో చిల్లరగాడివని దేశమంతా అంటున్నది
- నీ మాటలు ఎవరూ నమ్మరు
- నీ పార్టీ వాళ్లే నిన్ను తిడుడతున్నరు
- పీసీసీ అధ్యక్షుడిపై మంత్రి ఎర్రబెల్లి మండిపాటు..!

వివరాలు 02లో..

## రైతులను కేసీఆర్ నట్టేట ముంచిండు

- సోనియాగాంధీ తెలంగాణ ఇవ్వకపోతే.. మీరు బిచ్చం ఎత్తుకుని బతికేవాళ్ళు
- లక్ష కోట్ల రూపాయల ఆస్తులు పోగు చేసుకున్నది కేసీఆర్ కుటుంబం
- ఏం ఇచ్చినా.. ఏం చేసినా కార్యకర్తల రుణం తీర్చుకోలేను
- టీపీసీసీ చీఫ్ రెవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్19:

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మంత్రి కేటీఆర్ చేసిన విమర్శలకు టీపీసీసీ చీఫ్ రెవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్ సన్నాసి.. తెలంగాణకి.. కాంగ్రెస్ కి ఏం సంబంధం ఉందని అంటున్నాడు.. సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఇవ్వకపోతే.. మీరు బిచ్చం ఎత్తుకు బతికే వాళ్ళు అంటూ ఆయన మండిపడ్డారు. హైదరాబాద్ చుట్టూ లక్ష కోట్ల మిగతా 2లో..






## ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

- డ్యూటీలో ఉన్న జర్నలిస్టులకు ఎక్కడైనా ఓటేసే ఛాన్స్
- 12 అత్యవసర సేవల విభాగం వారికీ అవకాశం

వివరాలు 02లో..

## వాస్తవాలను వక్రీకరించారు

- రాహుల్‌కు జ్ఞాపక శక్తి తగ్గినట్లుంది
- రాహుల్‌కు మతిమరుపు పెరిగింది
- రామప్ప అభివృద్ధి చేసింది మేమే
- రాహుల్, ప్రియాంకలు మోడీకి థ్యాంక్స్ చెప్పాలి
- బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్19:

రామప్ప అభివృద్ధి చేసింది మోడీ అని బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో రాహుల్, ప్రియాంక గాంధీ పర్యటిస్తున్నారు..రామప్ప దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పీఎం మోడీకి ధన్యవాదాలు తెలపాలని, రామప్ప దేవాలయాన్ని పీఎం అభివృద్ధి చేశారని కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాహుల్, ప్రియాంక లు వాస్తవాలను వక్రీకరించి మాట్లాడారని మండిపడ్డారు. రాహుల్‌కు మిగతా 2లో..



## డబ్బు, మద్యం ప్రవాహాన్ని అరికట్టండి

- ఐదేళ్లలో అభ్యర్థుల ఆదాయం విపరీతంగా పెరిగింది
- రాష్ట్రంలో ఎన్నికలను ప్రహసంగా మారుస్తున్నారు
- అభ్యర్థులు ఎన్నికల నియమావళి సరిగ్గా పాటించడం లేదు
- ఎన్నికల నిర్వహణపై ఈసీ నిక్కచ్చిగా వ్యవహరించాలి
- కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీం న్యాయవాదుల ఫిర్యాదు

2



## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 4శాతం డీఏ

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్/న్యూఢిల్లీ-అక్టోబర్ 19:

పండుగ సీజన్‌లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు తీపి కబురు. ఉద్యోగులకు డీఏ, పెన్షనర్లకు డీఆర్‌ను 4 శాతం పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. దీంతో ఉద్యోగులకు డీఏ వారి మూల వేతనంలో 46 శాతానికి చేరింది. అలాగే నాన్ గెజిటెడ్ రైల్వే ఉద్యోగులకు 78 రోజుల వేతనాన్ని బోనస్‌గా ప్రకటించింది. ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఈ మేరకు పలు నిర్ణయాలు తీసుకున్నారు. మిగతా 2లో..

నిత్య నూతనంగా వెలువడుతూ..

నేటి ఫోకస్ న్యూస్ అను నిత్యం...ప్రజా పక్షం... తెలుగు డిజిటల్ దినపత్రిక

సంచలన వార్తా కథనాలతో నిత్యం విశేష పాఠకాధరణ పొందుతున్న, నేటి ఫోకస్ న్యూస్ డిజిటల్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారిగా, నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా, మండలాల వారిగా బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, విలేకరులు కావలెను.

ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.

9848488596

FOCUS TV TELUGU

# తెలంగాణలో రాబోయేది ప్రజా సర్కార్..




(మొదటి పేజీ తరువాయి..)

కలగలేదు. ముఖ్యమంత్రికి, పెద్ద పెద్ద కాంట్రాక్టర్లకు మాత్రమే లాభం కలిగింది. ధరణి పోర్టల్‌తో పేదల భూములను సీఎం కెసిఆర్ లాకున్నారు. ధరణజతో భూముల రికార్డులు మార్చేసి ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శలు గుప్పించారు. పెద్దపల్లిలో జరిగిన కాంగ్రెస్ సభలో కాంగ్రెస్ యువనేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ తెలంగాణ సీఎం కేసీఆర్, ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు. కేసీఆర్ అబద్దాల కోరు, మోదీ మోసగాడు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఇప్పుడు దొరల తెలంగాణ –ప్రజల తెలంగాణ మధ్య యుద్ధం జరుగుతోంది. కీలక శాఖలన్నీ ముఖ్యమంత్రి కుటుంబ సభ్యుల ఆధీనంలో ఉన్నాయి. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు, రుణ మాఫీ అమలు కాలేదు. పెద్ద పెద్ద రైతులకే రైతుబంధు లాభం జరిగింది. తెలంగాణకు వస్తే నాకు ఎంతో సంతోషంగా ఉంది. నాకు తెలంగాణతో ఉన్న సంబంధం... రాజకీయ సంబంధం కాదు. కుటుంబంతో ఉన్న అనుబంధం నాది. 2004లోనే తెలంగాణ ఏర్పాటుకు సానుకూలంగా ప్రకటన చేసింది. ఆ తర్వాత రాష్ట్ర ఏర్పాటుకు సోనియా నిర్ణయం తీసుకున్నారు. సింగరేణి గనులను ప్రైవేటు పరం కానివ్వం. ఇక్కడి గనులను అదానికి అమ్మే ప్రయత్నాన్ని మేమే అడ్డుకున్నాం.దేశవ్యాప్తంగా అన్ని వనరులను అదానికే మోడీ అప్పగిస్తున్నారు. కార్మికులు, రైతులకు కాంగ్రెస్ అండగా ఉంటుంది. దళితులకు మూడేకరాలని కేసీఆర్, 15 లక్షలు ఖాతాల్లో వేస్తామని మోదీ మోసం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట తప్పదు. కర్ణాటక, ఛత్తీస్‌గడ్‌లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం. కర్ణాటకలో మీరు ఎవరినైనా అడిగి తెలుసు కోండి.' అని రాహుల్ గాంధీ అన్నారు.తెలంగాణలోనూ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటాం. 6 గ్యారెంటీలను ఖచ్చితంగా అమలు చేస్తాం. ఎన్నికల తర్వాత మొదటి కేబినెట్ మీటింగ్ లోనే వీటిని అమలు చేస్తాం. అధికారంలోకి వచ్చిన మొదటి రోజే అమలు చేస్తాం అని హామీ ఇచ్చారు. కేసీఆర్ ఇక మీ ప్రభుత్వం ఉండదు. ప్రజల ప్రభుత్వం రాబోతోంది. బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం ఒక్కటే. ఈ మూడు పార్టీలు కలిసి పని చేస్తున్నాయి. బీజేపీకి ఓటు వేసినా, ఎంఐఎంకు వేసినా బీఆర్ఎస్ కు వేసినట్టే. నేను బీజేపీపై పోరాటం చేస్తున్నాను. నాపై 26 కేసులు పెట్టారు. లోక్‌సభ సభ్యత్వం రద్దు చేశారు. ఢిల్లీలో ఇంటిని లాక్కున్నారు.

సభలో మాట్లాడితే మైక్ కట్ చేస్తున్నారు. అవినీతి కేసీఆర్‌పై మాత్రం ఎలాంటి కేసులు ఉండవు. అన్ని విషయాల్లో బీజేపీకి బీఆర్ఎస్ మద్దత్తు ఇచ్చింది. ఇక్కడ బీఆర్ఎస్‌ను, ఢిల్లీలో బీజేపీని ఓడించాలి. కాంగ్రెస్ తుఫాన్ రాబోతుంది. కాంగ్రెస్ కార్యకర్తలే మా పులులు. ఎవరికి భయపడొద్దు, రాబోయేది తెలంగాణ ప్రజల ప్రభుత్వం. కాంగ్రెస్ సర్కారులో కార్యకర్తల భాగస్వామ్యం ఉంటుందని రాహుల్ గాంధీ అన్నారు.

రాజకీయంగా పార్టీకి నష్టమని తెలిసినా, కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని, పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని అన్నారు. ఒక కుటుంబంతో ఉండే అనుబంధం తనకు తెలంగాణతో ఉందన్న రాహుల్, నెహ్రూ, రాజీవ్ గాంధీ, ఇందిరా గాంధీలకు తెలంగాణతో మంచి అనుబంధం ఉందని గుర్తు చేశారు.

తెలంగాణ సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రిలా కాకుండా రాజులా వ్యవహరిస్తున్నారని రాహుల్ విమర్శించారు. రాష్ట్రంలో ముఖ్య శాఖలన్నీ తమ ఆధీనంలోనే ఉంచుకున్నారని మండిపడ్డారు. పదేళ్లలో కేసీఆర్ ఏ ఒక్క హామీనైనా నెరవేర్చారా అంటూ ప్రశ్నించారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఎంతమందికి ఇచ్చారని, రూ.లక్ష రుణ మాఫీ ఎంతమందికి చేశారో ప్రజలు ఆలోచించుకోవాలని అన్నారు. భూస్వాములు, ధనవంతులకు మేలు చేసేందుకే రైతు బంధు తెచ్చారని ధ్వజమెత్తారు. 'ధరణి' పేరుతో భూములు కంప్యూటరైజ్డ్ చేస్తున్నామని చెప్పి పేదల భూములను లాక్కున్నారని రాహుల్ ఆరోపించారు. ఈ సభలో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, మకాన్ సింగ్ రాజ్ ఠాకూర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి విజయ రమణారావు పాల్గొన్నారు.పెద్దపల్లి కాంగ్రెస్ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సీఎం కేసీఆర్‌పై విమర్శలు గుప్పించారు. 'ఏమిచ్చినా, ఎంత చేసినా కాంగ్రెస్ కార్యకర్తల రుణం తీర్చు కోలేనిది. ప్రజలను నట్టేట ముంచిన కేసీఆర్. మూడో సారి ముఖ్యమంత్రి కావాలని చూస్తున్నారు. ఉద్యోగాలు రాక ఆడ బిడ్డలు ఆత్మహత్యలు చేసుకుంటే అవహేళన చేస్తున్నారు. కేసీఆర్ మరోసారి మోసం చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకుంటే కేసీఆర్ కుటుంబం నాంపల్లి దర్గా నో, బిర్లా మందిర్ వద్దో బిచ్చము అడుక్కునేదన్నారు. ఇవాళ లక్ష కోట్లు, వేలాది ఎకరాల భూములు ఎక్కడి నుంచి వచ్చాయో కేసీఆర్ చెప్పాలి. రాహుల్ గాంధీ ఎవరూ అడుగుతున్న సన్నాసి కేటీఆర్. ఆ కుటుంబ త్యాగం ఏమిటో తెలుసుకోవాలి. గాంధీ కుటుంబానికి ఉండటానికి ఇళ్ళు లేని పరిస్థితి ఉంటే, పదేళ్లలో ఫామ్ హౌజ్ లు కట్టుకున్న చరిత్ర..ఇంత బలుపు ఎందుకు కేటీఆర్, తెలంగాణ రాకుంటే అమెరికాలో బాత్ రూమ్‌లు కడుక్కుని బతికేవాడివి.' అని రేవంత్ రెడ్డి విమర్శించారు. పెద్ద పల్లి కాంగ్రెస్ సభలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులతోనే కరీంనగర్ సస్యశ్యామలం అయిందని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు.

## కరప్షన్‌కు కేరాఫ్ కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి..)

తెలంగాణకు ఎప్పుడూ విలనేనని, గాంధీభవన్‌ను గాడ్సేకు అప్పగించినప్పుడే తెలంగాణ కాంగ్రెస్‌కు కౌంట్‌డౌన్ మొదలైందని సామాజిక మాధ్యమం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా దుయ్యబట్టారు. గత పదేండ్లుగా గిరిజన యూనివర్సిటీపై రాహుల్ ఎందుకు నోరెందుకు మెదపలేదని నిలదీశారు. విభజన హామీలపై ఏనాడూ ఎన్డీఏను ప్రశ్నించని రాహుల్‌కు తెలంగాణలో పర్యటించే అర్హత లేదన్నారు. 'కాంగ్రెస్ బస్సుయాత్ర తుస్సుమనడం ఖాయం. సంక్షేమంలో స్వర్ణయుగానికి కేరాఫ్ తెలంగాణ. చీకటి పాలనకు చిరునామా కర్ణాటక. గత పదేళ్ల కాలంలో.. గిరిజన యూనివర్సిటీపై రాహుల్ ఎందుకు నోరుమెదపలేదు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీపై ఒక్కసారైనా ఎందుకు బీజేపీని నిలదీయలేదు. విభజన హామీలపై ఏనాడూ ఎన్డీఏను ప్రశ్నించని రాహుల్‌కు తెలంగాణలో పర్యటించే అర్హత లేదు. కర్ణాటకలో ప్రజలకిచ్చిన హామీలన్నీ వందరోజుల్లోనే బొందపెట్టిన పార్టీ మీది. మ్యానిఫెస్టోలో ఇవ్వని హామీలను కూడా నెరవేర్చిన ప్రభుత్వం మాది. కర్ణాటకలో రైతులకు ఐదుగంటల కరెంట్ కూడాఇవ్వలేమని చేతులెత్తేసిన చేతకాని దద్దమ్మలు మీరు. రైతులకు 24 గంటలు నిరంతర ఉచిత విద్యుత్ అందిస్తూ.. తెలంగాణలో సాగును సంబురంగా మార్చిన పాలన మాది. నమ్మి ఓటేసిన కర్ణాటక ప్రజలను నట్టేట ముంచి తెలంగాణలో నాటకాలకు తెరతీస్తే నమ్మేదెవరు..కరప్షన్ కు కేరాఫ్ కాంగ్రెస్. కమిషన్ల కోసం కాంట్రాక్టర్లకు నిత్యం వేధింపులు. ఇక్కడికొచ్చి నీతి వాక్యాలా??. దశాబ్దాలుగా పోడుభూముల సమస్యను కోల్డ్ స్టోరేజీలో పెట్టింది మీరు. ఏకంగా 4.50 లక్షల ఎకరాల భూములు పంచి అడవిబిడ్డలకు పట్టాభిషేకం చేసిన ప్రభుత్వం మాది. శ్రీకాంతాచారిని బలితీసుకున్న కాంగ్రెస్‌కు ఆ అమరుడి పేరెత్తే హక్కు లేదు. తెలంగాణ ఏర్పాటులో పదేళ్ల జాప్యమే వందల మంది బలిదానాలకు కారణం. నిన్నఅయినా.. నేడు అయినా.. రేపు అయినా.. తెలంగాణకు నంబర్ వన్ విలన్ కాంగ్రెస్. గాంధీభవన్‌ను గాడ్సేకు అప్పగించిన నాడే.. తెలంగాణ కాంగ్రెస్‌కు కౌంట్‌డౌన్ మొదలైంది. ల్యాండ్ మాఫియాకు కేరాఫ్ మీ పీసీసీ చీఫ్. టిక్కెట్ల కోసం కోట్ల సొమ్ముతోపాటు భూములు రాయించుకుంటున్న రాబందు.. రేవంతు..రిమోట్ పాలన గురించి మీరా మాట్లాడేది..??, రిమోట్ కంట్రోల్ పాలనకు కేరాఫ్ మీ టెన్ జనపథ్.. మా ప్రభుత్వ రిమోట్ తెలంగాణ ప్రజల చేతిలో పదిలంగా ఉంది.. మీ గాంధీభవన్ రిమోటే గాడ్సే చేతిలో మాడి మసైపోతోంది. మూడు రోజుల పర్యటన చేసినా మూడు వందల రోజులు ముక్కు నేలకు రాసినా.. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ను నమ్మరు. వైఫల్యాల కాంగ్రెస్‌ను ఎప్పటికీ విశ్వసించరు' అని మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు.

## ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్/న్యూఢిల్లీ–అక్టోబర్19: త్వరలో ఐదు రాష్ట్రాలకు ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్తాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరం రాష్ట్రాల శాసనసభ సాధారణ ఎన్నికల్లో తొలిసారిగా జర్నలిస్ట్‌లకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే సదుపాయాన్ని కల్పించింది. అయితే ఆరోజు జర్నలిస్ట్‌లు ఎన్నికల వార్తల సేకరణ విధుల్లో ఉండాలి. అంతే కాకుండా ఎన్నికల కమిషన్ నుంచి పాసులు పొందాల్సి ఉంటుంది. జర్నలిస్ట్‌లతో పాటు ఎన్నికలతో సంబంధం లేని 12 అత్యవసర సేవల రంగానికి చెందిన ఉద్యోగులు సైతం ఇకపై పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. చాలా మంది అత్యవసర సేవల రంగాల్లో ఉద్యోగాలు చేస్తూ ఉద్యోగ స్వభావం రీత్యా ఓటు హక్కు ఉన్న ప్రాంతానికి దూరంగా ఉంటున్నారు. వారు తమ ఓటు హక్కును వినియోగించుకోలేని పరిస్థితి ఉంటోంది. ఈ నేపథ్యంలో వీరికి సైతం ఓటు హక్కు కల్పిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం ఈ నెల 10న ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 60(సీ) కింద ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వాలు సైతం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశాయి. ఇప్పటివరకు కొంత మందికి మాత్రమే బ్యాలెట్ ఓటు వేసే అవకాశం ఉండేది. వారిలో ఎన్నికల విధుల్లో పనిచేసే సిబ్బంది, సర్వీసు ఓటర్లు(సాయుధ బలగాలు), ప్రవాస ఓటర్లు మాత్రమే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునేవారు. అయితే ఈ సారి ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. 40 శాతం, ఆపై వైకల్యం కలిగిన దివ్యాంగులు, 80 ఏళ్లకు పైబడిన ఓటర్లకు ప్రస్తుత శాసనసభ ఎన్నికల్లో తొలిసారిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఇంటి నుంచే ఓటు వేసే సదుపాయాన్ని కల్పించనుంది. అలాగే జర్నలిస్టులు, ఎన్నికల విధులతో సంబంధం లేని అత్యవసర సేవల విభాగాల ఉద్యోగులకు సైతం పోస్టల్ సదుపాయం కల్పిస్తోంది. జర్నలిస్టులు, అత్యవసర విభాగాల ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించడానికి ప్రత్యేకంగా నోడల్ అధికారులను నియమించాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. నోడల్ అధికారుల వద్ద ఫారం?12డీ అందుబాటులో ఉంచాలని కోరింది. బ్యాలెట్ ఓటు వేయదలిచిన వారు దానిని నింపి స్థానిక ఎన్నికల అధికారికి సమర్పించాల్సి ఉంటుంది. వచ్చే నెల 3న ఎన్నికల నోటిఫికేషన్ రానుంది. అప్పటి నుంచి 5 రోజుల్లోగా పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కోరుతూ 'ఫారం?12డీ' దరఖాస్తులను స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించాల్సి ఉంటుంది. నవంబర్ 7 నాటికి దరఖాస్తులు రిటర్నింగ్ అధికారికి చేరితే వారికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించడానికి ఏర్పాట్లు చేస్తారు. కేంద్ర ఎన్నికల కమిషన్ పలు విభాగాలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసే అవకాశం కల్పిస్తోంది.

## రాహుల్‌గాంధీ మాటలకు ప్రజలు నవ్వుకుంటున్నరు

(మొదటి పేజీ తరువాయి..)

ఎలా వస్తుందని ప్రశ్నించారు. ఇది తెలంగాణ ద్రోహులకు తెలంగాణ ప్రేమికులకు మధ్య జరుగుతున్న యుద్ధమని చెప్పారు. రేవంత్ రెడ్డి పక్కా తెలంగాణ వ్యతిరేకి అని విమర్శించారు. ఆయన రేవంత్ రెడ్డి కాదని, రేటెంత రెడ్డి అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ శుష్క వాగ్దానాలతో ప్రజలను మోసం చేస్తున్నదని విమర్శించారు. విభజన హామీలపై కేంద్రాన్ని ఏనాటూ ప్రశ్నించలేదన్నారు. సింగరేణిని నాశనం చేసిందే కాంగ్రెస్ పార్టీ అని, తాడిచర్ల లాంటి గనులను ప్రైవేటు పరం చేసిందే కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. కేంద్రం కోల్ బ్లాకులను వేలం వేస్తుంటే కాంగ్రెస్ చోద్యం చూసిందన్నారు. కుటుంబ రాజకీయాల గురించి ప్రియాంక గాంధీ మాట్లాడటం పెద్ద జోక్ అంటూ మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. మోతీలాల్ కొడుకు నెహ్రూ.. జవహర్‌లాల్ కూతురు ఇందిరా.. ఆమె కొడుకు రాజీవ్.. ఆయన కూతురు ప్రియాంక అని విమర్శించారు.

## వాస్తవాలను వక్రీకరించారు

(మొదటి పేజీ తరువాయి..)

జ్ఞాపక శక్తి తగ్గినట్లు ఉందని, రాహుల్ కు మతిమరుపు పెరిగిందని అన్నారు. వాస్తవాలు మర్చిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ కు కొన్ని ప్రశ్నలు అడుగుతున్న.. రాహుల్ కు దమ్ము ధైర్యం ఉంటే నా ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. 2004లో టీఆర్ఎస్ తో కాంగ్రెస్ పొత్తు పెట్టు కాలేదా? అధికారం పంచుకోలేదా? మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉంటే కేసీఆర్ కేంద్ర మంత్రిగా లేరా? రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ లో టీఆర్ఎస్ వాళ్ళు మంత్రులు కాలేదా? 2014 లో కాంగ్రెస్ లో గెలిచిన ఎమ్మెల్యేలు.. ఏ పార్టీలోకి వెళ్లి చేరారు? ఎవరికి ఓటు వేస్తే ఎవరికి లాభం జరిగింది? కాంగ్రెస్ లో గెలిచిన ఎమ్మెల్యేలు టీఆర్ఎస్ లో చేరి కేసీఆర్ కు మడుగులు వత్త లేదా? అంటూ ప్రశ్నించారు. బీజేపీ జాబితా సిద్ధం కాగానే చెప్తామని అన్నారు. రాజాసింగ్ వ్యవహారం మా అంతర్గతం అన్నారు. సస్పెన్స్ ఎత్తివేస్తే రాజాసింగ్ పోటీలో ఉంటారని స్పష్టం చేశారు.రేపు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డాతో సమావేశమవుతామని తెలిపారు. అభ్యర్థుల కసరత్తు ప్రారంభం చేశామన్నారు. ఎవరికి ఎవరు బిటిమ్.. కాంగ్రెస్ కు బీఆర్ఎస్ బిటీమ్ అన్నారు. 2013 లో టీఆర్ఎస్ ను కాంగ్రెస్ లో మెర్జ్ చేసేందుకు చర్చలు జరగలేదా? అని ప్రశ్నించారు. ఎవరికి ఎవరు బిటిమో రాహుల్ చెప్పాలి? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు రేవంత్ పై ఓటుకు నోటు కేసు ఏమయింది? ఎందుకు తొక్కి పెట్టారు? అని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు మధ్యవర్తిగా మజ్లిస్ ను పెట్టుకున్నారని మండిపడ్డారు. మూడు పార్టీలు కలిసి అట ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు పార్టీల %ఐచీూ% ఒక్కటే అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. పూర్తి అవగాహనతో మూడు పార్టీలు పని చేస్తున్నాయని సంచలన వ్యాఖ్యాలు చేశారు. రాహుల్ చర్చలు సిద్దమా? అని సవాల్ విసిరారు. డిల్లీ ఐనా, హైదరాబాద్ అయినా రాహుల్ తో నేను చర్చకు సిద్దం అని అన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 4శాతం డీఏ..

(మొదటి పేజీ తరువాయి..)

డీఏ, డీఆర్ పెంపుతో 48.67 లక్షల మంది కేంద్ర ప్రభుత్వోద్యోగులు, 67.95 లక్షల మంది పెన్షనర్లు లబ్ధి పొందుతారని ఆయన తెలిపారు. వీటి తో ఖజానాపై రూ.2,857 కోట్ల భారం పడనుంది. డీఏ పెంపు 2023 జూలై 1 నుంచి వర్తిస్తుంది. గత మార్చి, 2022 సెప్టెంబర్‌లో డీఏ, డీఆర్ 4 శాతం మేరకు పెరిగాయి. ఇక బోనస్ పెంపుతో లోకో పైలట్లు, గార్డులు, స్టేషన్ మాస్టర్లు, సూపర్‌వైజర్లు, టెక్నీషియన్లు, పాయింట్స్ మెన్, ఇతర గ్రూప్– సి సిబ్బంది సహా 11.07 లక్షల మంది రైల్వే ఉద్యోగులు లబ్ది పొందనున్నారు. దీని ద్వారా రైల్వేలపై రూ.1,969 కోట్ల ఆర్థిక భారం పడనుంది. మరోవైపు చక్కెర ఎగుమతులపై నిషేధాన్ని అక్టోబర్ నెలాఖరును దాటి నిరవధికంగా కేంద్రం పొడిగించింది. భారత్ ప్రపంచంలో అతి పెద్ద చక్కెర తయా రీదారు. రెండో అతి పెద్ద ఎగుమతిదారు. 2024–25 రబీ మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి గోధుమ లకు మద్దతు ధరను మరో రూ.150 మేర పెంచుతూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం క్వింటాల్‌కు మద్దతు ధర రూ.2,125గా ఉంది. దీన్ని రూ.2,275కు పెంచినట్లుగా కేంద్రం ప్రకటించింది. కేంద్రంలో మోడీ ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ స్థాయిలో మద్దతు ధరను పెంచడం ఇదే తొలిసారి. ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలో గోధుమలు సహా బార్లీ, ఎర్రపప్పు, శనగలు, కుసుమ, ఆవాల మద్దతు ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఎర్రపప్పు (మసూర్) ధర రూ.425 మేర పెంచడంతో క్వింటాల్ ధర రూ.6,425కి చేరింది. ఆవాలకు కనీస మద్దతు ధరను రూ.200 పెంచడంతో అది రూ.5,650కి చేరుకుంది. కుసుమలు క్వింటాల్ రూ.5,650గా ఉండగా, రూ.150 చొప్పున పెంచడం తో రూ.5,800లకు చేరింది. బార్లీ మద్దతు ధరను రూ.115 మేర పెంచడంతో ధర 1,735 నుంచి రూ.1,850కి చేరింది. శనగల కనీస మద్దతు ధరను రూ.150 మేర పెంచారు. దీని ధర క్వింటాల్‌కు రూ.5,335 నుంచి రూ.5,440కి చేరింది.

## రాహుల్ పర్యటనలో అపశృతి

(మొదటి పేజీ తరువాయి..)

ఆసుపత్రిలో గాయాలతో చికిత్స పొందుతున్నారు. పెద్ద ప్రమాదం తప్పి ఆసుపత్రిలో గాయాలతో చికిత్స పొందుతున్నారు. ఈ ప్రమాదం జయశంకర్ భూపాలపల్లిలో జరిగింది. బుధవారం రాత్రి ములుగు నుండి భూపాలపల్లికి చేరుకున్న రాహుల్ గాంధీ భూపాలపల్లి సమీపంలోని జెన్కో గెస్ట్ హౌస్ లో బస చేశారు. గురువారం ఉదయం అక్కడి నుండే భారీ బైక్ ర్యాలీ ద్వారా భూపాలపల్లి మీదుగా కాటారంకు బయలుదేరారు. ఈ ర్యాలీలో సాధారణ కార్యకర్తలతో పాటు పలువురు ముఖ్య నేతలు కూడా పాల్గొన్నారు. అయితే కుండా సురేఖ కూడా ఓ స్కూటీ నడుపుతూ రాహుల్ గాంధీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. భూపాలపల్లి నుండి స్కూటీ నడుపుతూ బైక్ ర్యాలీలో పాల్గొన్న కొండా సురేఖ.. మేడిపల్లి సమీపంలోకి చేరుకోగానే ప్రమాదానికి గురయ్యారు.. స్కూటీ అదుపుతప్పి కింద పడడంతో కొండా సురేఖ కు తీవ్ర గాయాలయ్యాయి. అయితే హెల్మెట్ లేకుండా బైక్ నడపడంతో తలకు, మొఖానికి.. రెండు చేతులకు, కాలికి గాయాలయ్యాయి.. అమే అంగరక్షకులు, తోటి కార్యకర్తలు గమనించి ఓ వాహనంలో సురేఖ ను ఆస్పత్రికి తరలించారు.. ప్రాథమిక చికిత్స అనంతరం హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆసపత్రికి తరలించారు. అయితే, ఎన్నికల కు సర్వం సిద్దమవుతున్న వేల కొండా సురేఖ ఇలాంటి ప్రమాదానికి గురి కావడం కొండా దంపతులకు తీవ్రనష్టం గా బావిస్తున్నారు%ొూ% తన సతీమణి గాయాలతో చికిత్స పొందుతుండడం చూసి భర్త మాజీ %మీాజ% కొండా మురళి తీవ్ర భావోద్వగానికి లోనయ్యారు. కొండా సురేఖ అభిమానులు, అనుచరులు, పార్టీ శ్రేణులు తీవ్ర ఆందళన చెందుతున్నారు.

## తెలంగాణలో జనసేనకి 10 సీట్లు ఆఫర్?

(మొదటి పేజీ తరువాయి..)

లేదు అంటూ ప్రకటించిన బీజేపీ పార్టీ, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ని కలిసి పొత్తుల విషయం లో చర్చలు జరిపింది. తెలంగాణ బీజేపీ పార్టీ అధ్యక్ష్యుడు కిషన్ రెడ్డి( , అరవింద్ లు పవన్ కళ్యాణ్ ని కలిసి ఆయనతో సుదీర్ఘంగా చర్చలు జరిపారు. ముందుగా జనసేన పార్టీ ని ఎన్నికల నుండి తప్పుకొని, బీజేపీ కి మద్దతు ఇవ్వాల్సిందిగా కిషన్ రెడ్డి పవన్ కళ్యాణ్ ని కోరినట్టుగా వార్తలు వినిపించాయి. కానీ ఆ తర్వాత జనసేన పార్టీ నుండి అధికారికంగా పొత్తుల గురించి చర్చలు సాగించినట్టు తెలుస్తుంది. ఇప్పటికే పవన్ కళ్యాణ్ 32 స్థానాల్లో పోటీ చేస్తున్నామని అభ్యర్థులతో సహా ప్రకటించాడు. ఇప్పుడు పొత్తులో భాగంగా ఆ 32 సీట్లను ఇవ్వాల్సిందిగా పవన్ కళ్యాణ్ బీజేపీ ని అడిగినట్టు తెలుస్తుంది. ఆయన ప్రకటించిన ఆ 32 స్థానాల్లోనూ బీఆర్ఎస్ మరియు కాంగ్రెస్ మధ్య నువ్వా నేనా అనే రేంజ్ పోటీ ఉంది. బీజేపీ పార్టీ కి మూడవ స్థానమే, కొన్ని చోట్ల డిపాజిట్స్ దక్కడం కూడా కష్టం. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం అవి పొత్తులో భాగంగా జనసేన కి ఇవ్వడమే సమంజసం అని అంటు న్నారు. కానీ బీజేపీ పార్టీ 10 సీట్లు మాత్రమే జనసేన కి ఇవ్వాలని చూస్తుందట. అందులో రెండు స్థానాల్లో బీజేపీ కి బలమైన ఓటు బ్యాంక్ ఉంది. ఈ రెండు స్థానాల్లో జనసేన పార్టీ పోటీ చేసే అవకాశం ఉంది. పది స్థానాలకు పవన్ కళ్యాణ్ ఒప్పుకుంటాడా లేదా అనేది చూడాలి. మొన్న రాత్రి హైదరాబాద్ జనసేన పార్టీ ఆఫీస్ లో తెలంగాణ ముఖ్య నేతలతో భేటీ అయినా పవన్ కళ్యాణ్ తో అక్కడి నేతలు ఎట్టిపరిస్థితిలో తెలంగాణ లో పోటీ చెయ్యడం ఆపొద్దు అని రిక్వెస్ట్ చేసారు. వాళ్లందరితో పవన్ కళ్యాణ్ నా పై చాలా ఒత్తిడి ఉంది, నా నిర్ణయం మరో రెండు రోజుల్లో స్పష్టంగా తెలియచేస్తాను అని చెప్పాడు.దీనికి సంబంధించిన వీడియో ని కూడా విడుదల చేసారు. పొత్తు గురించి ప్రస్తుతం చర్చలు మాత్రమే జరిగాయి కానీ ఇంకా ఖరారు కాలేదు. ఆంధ్ర ప్రదేశ్ లో తెలుగు దేశం పార్టీ తో జనసేన పొత్తు పెట్టుకుంది. మరి తెలుగు దేశం పార్టీ బీజేపీ – జనసేన తో కలుస్తుందా?, ఇప్పటికే 117 స్థానాల్లో పోటీ చెయ్యబోతున్నాము అని టీడీపీ పార్టీ అధికారికంగా ప్రకటించేసింది, చివరి నిమిషం లో ఈ నిర్ణయం మారుతుందా..?. ఆంధ్ర ప్రదేశ్ సంగతి పక్కన పెడితే, తెలంగాణ లో ప్రస్తుతం ఉన్న పరిస్థితి లో ఈ మూడు పార్టీలు కలిసి పోటీ చేస్తేనే మెరుగైన ఫలితాలు వస్తాయి. రాబొయ్యే రోజుల్లో ఏమి జరగబోతుందో చూడాలి.

## డబ్బు, మద్యం ప్రవాహాన్ని అరికట్టండి

నేటి ఫోకస్‌న్యూస్, హైదరాబాద్–అక్టోబర్19: తెలంగాణ ఎన్నికల నిర్వహణపై కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు న్యాయవాదులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు న్యాయవాది జగన్ మాట్లాడుతూ.. తెలంగాణ ఎన్నికలకు సర్వం సిద్ధం అవుతున్న వేళ, కొన్ని విషయాల్లో కేంద్ర ఎన్నికల సంఘం నిక్కచ్చిగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది అని ఆయన తెలిపారు. ముఖ్యంగా 2018లో పోటీ చేసిన అభ్యర్థుల ఆధాయాలు, ఈ ఐదేళ్లలో విపరీతంగా పెరిగి పోయాయని పేర్కొన్నారు. గత అఫిడవిట్, తాజాగా సమర్పించే అఫిడవిట్లను పోల్చి చూడాలి అని చెప్పామని ఆయన వెల్లడించారు. ఈ ఐదేళ్లలో ఆదాయం ఏ విధంగా పెరిగింది.. అక్రమ పద్దతిలోనే, సరైన మార్గంలోనా అనే విషయాన్ని ముందే పరిశీలించాలి అని సుప్రీంకోర్టు లాయర్ జగన్ అన్నారు. చాలా మంది అభ్యర్థులు ఎన్నికల నియమావళి సరిగ్గా ఫాలో కావడం లేదు.. పైగా డబ్బులు, మద్యం పంచడం తెలంగాణలో నార్మల్ అయింది.. ఎన్నికలను ప్రహసంగా మారుస్తున్నారు అని ఆయన ఆరోపించారు. దయచేసి డబ్బు, మద్యం ప్రవాహాన్ని అరికట్టి ఓటర్లను ప్రభావితం చేయకుండా చూడాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్ దే.. ప్రస్తుత సమయంలో ఎన్నికల అధికారుల నిఘా చాలా కీలకం.. కేంద్ర ఎన్నికల సంఘానికి ఇచ్చిన ఫిర్యాదులోని అంశాలు.. ఓట్ల కోసం ప్రకటనలు చేసే పత్రికలు, టీవీల్లోనే క్రిమినల్ కేసులపై ప్రకటనలు ఇవ్వాలని న్యాయవాది జగన్ చేశారు.

## రేవంత్‌రెడ్డి ఓ 420

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్–అక్టోబర్19: పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మండిపడ్డారు. కాటారం సభలో రాహుల్, రేవంత్ చేసిన వ్యాఖ్యలపై ఆయన ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి 420.. తనలాగా బ్రోకర్ మాటలు అంటూ విమర్శించారు. 'నేను దద్దమ్మ నే!.. అందుకే నన్ను ప్రజలు ఏడుసార్లు గెలిపించారు. నువ్వు ఒకసారి పోటీ చేసినకాడ మళ్లీ పోటీ చేయవు. ఓడిపోతున్నావు. నువ్వో చిల్లరగాడివని దేశమంతా అంటున్నది. నీ మాటలు ఎవరూ నమ్మరు. నీ పార్టీ వాళ్లే నిన్ను తిడుడతున్నరు. నువ్వు రూ.10కోట్లు, రూ.20 కోట్లకు టిక్కెట్లు అమ్ముకుంటున్నవని చెబుతున్నరు. ఏబీవీపీ, టీఆర్ఎస్, టీడీపీ పార్టీలను మారి కాంగ్రెస్‌కు వచ్చావు. నువ్వు వచ్చినంకనే.. కాంగ్రెస్ నాశనం అయ్యింని మా పార్టీ వాళ్లే అంటున్నరు. ఓటుకు నోటు కేసులో జైలుకు పోయి వచ్చినోడు రాసేస్తే.. రాహుల్ గాంధీ చదువుతున్నాడు' అంటూ విమర్శించారు. రాహుల్ గాంధీకి కాళేశ్వరం ప్రాజెక్టు.. సింగరేణి గురించి ఏం తెలుసని ప్రశ్నించారు. 60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ఇలాంటి ప్రాజెక్టు ఎక్కడైనా కట్టారా? కాళేశ్వరం ప్రాజెక్టు విలువ కూడా తెలియదని, లక్ష కోట్ల అవినీతి ఎలా జరిగిందని ప్రశ్నించారు.

## మంత్రి నిరంజన్ రెడ్డిని గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇద్దాం

- టీఆర్ఎస్ నాయకుడు నరేష్ రాజు

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)–చారకొండ వెంకటేష్ అక్టోబర్ 19: వనపర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మంచి కానుకగా ఇద్దామని బిఆర్ఎస్ పార్టీ నాయకుడు నరేష్ రాజు అన్నారు. గురువారం పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని మూడు, నాలుగు వార్డులలో ముమ్మరంగా ప్రచారాని నిర్వహించారు. గడపగడపకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తొమ్మిదేళ్లలో చేసిన అభివృద్ధిని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అడుగుతున్నట్టు టిఆర్ఎస్ నాయకుడు నరేష్ రాజు తెలిపారు, వనపర్తి నియోజకవర్గానికి పెబ్బేరు మండలానికి అభివృద్ధికి మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఎనలేని కృషి చేశారని మంత్రి నిరంజన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు కానుకగా ఇద్దామని ఆయన అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, తదితరులు అధిక పాల్గొన్నారు.



## ఎన్నికల వేళ...అందరినీ కాక పట్టాల్సిందే..?

### గొర్ల కాపరి ముచ్చటించిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

(నేటి ఫోకస్‌న్యూస్-నిర్మల్,అక్టోబర్19)

ఎన్నికల సమయంలో పోటీ చేసే అభ్యర్థులను ఎవరినీ వదలిపెట్టరు. ఓట్లను అభ్యర్థించేందుకు నానా తంటాలు పడుతుంటారు. ఈ నేపథ్యంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్మల్ నియోజకవర్గంలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి విస్తృతంగా పర్యటిస్తున్నారు. మామడ మండల వాస్తవాపూర్‌లో ప్రచారానికి వెళ్తుండగా మార్గమధ్యలో గొర్ల మందతో వెళ్తున్న గొర్ల కాపరి మంత్రికి కనిపించారు. వెంటనే కాన్వాయ్‌ని ఆపి గొర్ల కాపరి మహేష్‌తో ముచ్చటించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఎలా ఉన్నాయి? గొల్ల, కురుమలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సబ్సిడీ గొర్రెల పంపిణీ పథకం ద్వారా గొర్లు తీసుకున్నావా? అని మహేష్ ను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ వచ్చినంకా అన్ని కులాల వారికి మంచి లాభం జరుగుతుంది. ఎన్నో కుటుంబాలు గొర్రెలను నమ్ముకుని బతుకుతున్నాయి. మాలాంటోళ్లకు సీఎం కేసీఆర్ సబ్సిడీపై గొర్రెలను పంపిణీ చేస్తూ ఆదుకుంటున్నారు. నాకు కూడా గొర్రెలు వచ్చాయి. తాతముత్తాతల కాలం నుంచే మా కుటుంబం గొర్రెలను మేపుతూ బతుకుతుంది. మాకు మంచి చేస్తున్న కేసీఆర్‌సార్‌కే అండగా ఉంటామని మహేష్ సమాధానం ఇచ్చారు.



## కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దు : తలసాని శ్రీనివాస్‌యాదవ్

(నేటి ఫోకస్‌న్యూస్-హైదరాబాద్,అక్టోబర్19)

కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో యాభై ఏండ్లు అధికారంలో ఉండి ఏం చేసిందో చెప్పాలి. ఎన్నికలు వచ్చినప్పుడే కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ప్రజలు గుర్తుకొస్తారని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. గురువారం సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని మొండా మార్కెట్ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మంత్రి ప్రచారానికి స్థానిక ప్రజలు మంగళహారతులు, డప్పు చప్పుళ్లు, బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ..గతంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదు. 50 సంవత్సరాలలో జరగని అభివృద్ధిని తొమ్మిదిన్నర సంవత్సరాలలో చేసి చూపెట్టామన్నారు. ప్రజల కష్టాల సుఖాల్లో పాలు పంచుకోని కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఎన్నికల సమయంలో మాయమాటలతో మన మధ్యకు వస్తున్నారు. అలాంటి వారి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు హెచ్‌సీఏ ఎన్నికలు

### బీఆర్ఎస్-బీజేపీ మద్దతుదారుల మధ్య తీవ్ర పోటీ

(నేటి ఫోకస్‌న్యూస్-హైదరాబాద్,అక్టోబర్19)

నేడు హెచ్‌సీఏ ఎన్నికలు జరగనున్నాయి. అయితే, అసెంబ్లీ ఎన్నికలను హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఎన్నికలు తలపిస్తున్నాయి. పోటా పోటీగా ప్రెస్ మీట్ లు, ఒకరిపై ఒకరు ఆరోపణల పర్వం చేసుకుంటున్నారు. దీంతో హెచ్‌సీఏ ఎన్నికలకూ రాజకీయ రంగు పులుముకుంది. బీఆర్ఎస్-బీజేపీ మద్దతుదారుల మధ్య పోటీ కొనసాగుతుంది. యూనైటెడ్ మెంబర్స్ ఆఫ్ హెచ్‌సీఏ ప్యానెల్ పేరుతో జగన్మోహన్ రావు బరిలోకి దిగుతున్నారు. తమకు ప్రభుత్వ మద్దతు ఉందని ఆయన తెలిపారు.




ఇక, %ఎజూ% అధ్యక్షునిగా పోటీ చేస్తున్న జగన్ మోహన్ రావు.. %ఎజూ% వైస్ ప్రసిడెంట్ గా శ్రీధర్, సెక్రటరీగా హరి నారాయణ రావు, ట్రెజరర్ గా శ్రీనివాస్ రావు, జాయింట్ సెక్రటరీగా నోయెల్ డేవిడ్, కౌన్సిలర్ గా వినోద్ అన్సార్, హమ్మద్ ఖాన్ పోటీలోకి దిగుతున్నారు. అయితే, గుడ్ గవర్నెన్స్ ప్యానెల్ పేరుతో పోటీలోకి అనిల్ కుమార్ ప్యానల్ దిగుతుంది. బీజేపీ నేతలు, హెచ్‌సీఏ మాజీ అధ్యక్షుడు వివేక్ వెంకటస్వామి, వినోద్ వెంకటస్వామి మద్దతుతో అనిల్ కుమార్ అధ్యక్షునిగా పోటీ చేస్తున్నారు. హెచ్‌సీఏ వైస్ ప్రసిడెంట్ గా దళ్ జీత్ సింగ్.. సెక్రటరీగా ఆగం రావు, ట్రెజరర్ గా మహేంద్ర, జాయింట్ సెక్రటరీగా బసవ రాజు, కౌన్సిలర్ గా వినోద్ ఇంగ్లే బరిలోకి దిగుతున్నారు. మరో వైపు, క్రికెట్ ఫస్ట్ ప్యానెల్ పేరుతో హెచ్‌సీఏ ఎన్నికల బరిలోకి శివలాల్ యాదవ్, అర్షద్ ఆయూబ్ ప్యానల్ అధ్యక్షునిగా అమర్నాథ్ పోటీ చేస్తున్నారు. వైస్ ప్రసిడెంట్ గా జీ.శ్రీనివాస్, ట్రెజరర్ గా సంజీవి రెడ్డి, జాయింట్ సెక్రటరీగా చిట్టి శ్రీధర్, కౌన్సిలర్ గా సునీల్ అగర్వాల్ ఉన్నారు.

## కిషన్ రెడ్డితో సహా కీలక నేతలు

# ఢిల్లీకి పయనం

- అభ్యర్థుల ఎంపికపై బీజేపీ కసరత్తు

(నేటి ఫోకస్‌న్యూస్-హైదరాబాద్,అక్టోబర్19)

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపికపై బీజేపీ కసరత్తు కొనసాగుతుంది. ఈనేపథ్యంలో ఇవాళ ఢిల్లీలో తెలంగాణ బీజేపీ నేతల కీలక భేటీ అయ్యారు. ఇప్పటికే ఢిల్లీకి తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి, లక్ష్మణ్, బండి సంజయ్, ఈటల రాజేందర్ చేరుకున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, జేపీ నడ్డాతో రాష్ట్ర నేతల ప్రత్యేక భేటీ అయ్యారు. తెలంగాణలో రూట్ మ్యాప్, అభ్యర్థుల ఖరారుపై చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. అన్ని కుదిరితే ఇవాళ రాత్రికే తెలంగాణ బీజేపీ అభ్యర్థుల తొలి జాబితా విడుదల చేసే అవకాశం ఉందని సమాచారం. తొలిజాబితాలో కనీసం 35 మంది పేర్లు ఉన్నాయనే ప్రచారం మొదటి పార్టీ వర్గాల్లో జరుగుతోంది. అయితే ఈరోజు జాబితా ప్రకటిస్తే 60 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించాలని పార్టీ భావిస్తోంది. ఇతర పార్టీల అసంతృప్తి నేతలు కూడా బీజేపీలో చేరే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో పార్టీ అభ్యర్థుల జాబితా ప్రకటన ఆలస్యం కానుంది. అయితే తెలంగాణ బీజేపీ అభ్యర్థుల లిస్ట్ పై నిన్న రాత్రి కిషన్ రెడ్డి నివాసంలో సుదీర్ఘంగా సమావేశం జరిగిన విషయం తెలిసిందే. అయితే తొలి జాబితాలో ఎలాంటి వివాదాలు, ఇతర పార్టీల వలసలు లేకుండా అసెంబ్లీ స్థానాల జాబితాను ప్రకటించాలని పార్టీ అధిష్టానం భావిస్తోంది. తెలంగాణ బీజేపీ ముఖ్య నేతలు ఇవాళ న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ కానున్నారు. కాశీ పార్టీ అగ్రనేతలు పార్టీ నేతలకు రోడ్ మ్యాప్ ఇవ్వనున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుంచి బీజేపీ నాయకత్వం దరఖాస్తులను ఆహ్వానించింది. రాష్ట్రవ్యాప్తంగా ఆరు వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి గరిష్టంగా 66 దరఖాస్తులు వచ్చాయి.తెలంగాణలో ఈ దఫా అధికారాన్ని చేజిక్కించుకోవాలని కమలదళం పట్టుదలతో ఉంది. దీంతో రాష్ట్రంలో బీజేపీ జాతీయ నాయకత్వం కూడా దృష్టి సారించింది. గతంలో జరిగిన హుజూరాబాద్, దుబ్బాక అసెంబ్లీ ఉప ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించింది. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో 48 కార్పొరేట్ సీట్లను గెలుచుకుంది. దీంతో బీజేపీ అధిష్టానం గత కొంత కాలంగా తెలంగాణపై ఫోకస్ పెంచింది. గతంలో యూపీలో పనిచేసిన సునీల్ భన్సాల్ నేతృత్వంలోని బృందం రాష్ట్రంలో పనిచేస్తోంది. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే కార్యక్రమాలపై బీజేపీ నాయకత్వం దృష్టి సారించింది. దక్షిణాదిలో కర్ణాటకలో బీజేపీ అధికారాన్ని కోల్పోయింది. దీంతో తెలంగాణలో అధికారాన్ని కైవసం చేసుకునేందుకు ఆ పార్టీ



వ్యూహరచన చేస్తుంది. ఈ నెల మొదటి వారంలో ప్రధాని నరేంద్ర మోదీ రెండుసార్లు రాష్ట్రానికి వచ్చారు. తెలంగాణ ప్రజలపై వరాలు కురిపించారు. నిజామాబాద్‌లో జరిగిన సభలో బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఈ నెల 6న జరిగిన బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై దిశానిర్దేశం చేశారు

## నిస్సిగ్గు మాటలకు కేరాఫ్ అడ్రస్ కేటీఆర్

- తెలంగాణకు అసమర్థుల పాలన ఇక అవసరం లేదు
- ఐటీఐఆర్ ప్రాజెక్టును పాతాళానికి తొక్కిన బీఆర్ఎస్
- కేటీఆర్ వ్యాఖ్యలకు రేవంత్‌రెడ్డి కౌంటర్
- సింగరేణి ఎన్నికలు జరగాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్19:



కాంగ్రెస్?పై కేటీఆర్ వ్యాఖ్యలకు.. రేవంత్?రెడ్డి కౌంటర్ ఇచ్చారు. నిస్సిగ్గు మాటలకు కేరాఫ్ అడ్రస్ కేటీఆర్ అని ఆరోపించారు. విభజన చట్టంలోని హామీలను అమలు చేయించలేని అసమర్థులని విమర్శించారు. తెలంగాణకు అసమర్థుల పాలన ఇక అవసరం లేదని రేవంత్?రెడ్డి ట్వీట్ చేశారు. 10 ఏళ్లు అధికారంలో ఉండి అంట కాగింది బీజేపీ, బీఆర్ఎస్ అని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ఇచ్చిన గిరిజన వర్సిటీ, బయ్యారం ఉక్కుకు పాతరేసింది మీరేనని ఆయన ఆక్షేపించారు. కాంగ్రెస్ ఇచ్చిన ఐటీఐఆర్ ప్రాజెక్టును పాతాళానికి తొక్కింది బీఆర్?ఎస్ ప్రభుత్వమేనని రేవంత్?రెడ్డి విమర్శించారు. విభజన చట్టంలోని హామీలను అమలు చేయించలేని అసమర్థులని.. తెలంగాణకు అసమర్థుల పాలన ఇక అవసరం లేదని ఆయన ట్వీట్ చేశారు. అసలేం జరిగిదంటే : తెలంగాణకు నంబర్? వన్? విలన్ కాంగ్రెస్? అని కేటీఆర్ ధ్వజమెత్తారు. ల్యాండ్? మాఫియాకు కేరాఫ్? రేవంత్? రెడ్డి అని విమర్శించారు. ఆయన.. ముక్కు నేలకు రాసినా రాష్ట్ర ప్రజలు హస్తం పార్టీని నమ్మరని తెలిపారు. సంక్షేమంలో స్వర్ణయుగానికి కేరాఫ్ తెలంగాణ.. చీకటి పాలనకు చిరునామా కర్ణాటకని దుయ్యబట్టారు. గత పదేళ్ల కాలంలో ట్రైబల్ యూనివర్సిటీపై రాహుల్ గాంధీ ఎందుకు నోరు మెదపలేదని కేటీఆర్ ప్రశ్నించారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీపై.. రాహుల్ గాంధీ ఒక్కసారైనా ఎందుకు బీజేపీని నిలదీయలేదని కేటీఆర్ ప్రశ్నించారు . విభజన హామీలపై ఏనాడూ ఎన్డీఏను ప్రశ్నించని రాహుల్?కు.. రాష్ట్రంలో పర్యటించే అర్హత లేదని విమర్శించారు. కర్ణాటకలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ వంద రోజుల్లోనే బొందపెట్టిన హస్తం పార్టీ అని మండిపడ్డారు. కానీ తెలంగాణలో మేనిఫెస్టోలో ఇవ్వని హామీలనూ నెరవేర్చిన ప్రభుత్వం తమదని కేటీఆర్ అన్నారు. నమ్మి ఓటేసిన కర్ణాటక ప్రజలను నట్టేట ముంచి.. తెలంగాణలో నాటకాలకు తెర తీస్తే నమ్మేవారు ఎవరూ లేరని కేటీఆర్ పేర్కొన్నారు. కరప్షన్?కు కేరాఫ్ కాంగ్రెస్ అని దుయ్యబట్టారు. కర్ణాటకలో కమీషన్ల కోసం కాంట్రాక్టర్లను నిత్యం వేధింపులకు గురి చేసి.. ఇక్కడికొచ్చి నీతి వాక్యాలు చెబుతున్నారా అంటూ నిలదీశారు. పోడు భూముల సమస్యను దశాబ్దాలుగా కోల్డ్ స్టోరేజీలో పెట్టింది మీరైతే.. ఏకంగా 4.50 లక్షల ఎకరాల భూములు పంచి అడవి బిడ్డలకు పట్టాభిషేకం చేసిన ప్రభుత్వం తమదని కేటీఆర్ గుర్తుచేశారు. శ్రీకాంతాచారిని బలి తీసుకున్న కాంగ్రెస్ పార్టీకి.. ఆ అమరుడి పేరెత్తే హక్కు లేదని కేటీఆర్ విమర్శించారు.

## రాహుల్ గాంధీని విమర్శించే హక్కు బీఆర్ఎస్‌కు లేదు

### కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

(నేటి ఫోకస్‌న్యూస్-హైదరాబాద్,అక్టోబర్19)

జగిత్యాల పట్టణంలోని 22 వార్డ్ అరవింద్ నగర్ లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ మళ్ళీ అధికారంలోకి వస్తే లిక్కర్ రాణి బతుకమ్మ మీద గౌరమ్మకు బదులు విస్కీ బాటిల్ పెట్టి బతుకమ్మ ఆడుతాదని కవిత ఉద్దేశించి వ్యంగంగా మాట్లాడారు. ఎంపీగా కవితకు ముత్యంపేట, భోధన్ చక్కెర ఫ్యాక్టరీలు మూసివేయించిన ఘనత దక్కింది అని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పెదల కోసం జగిత్యాలలో సూపర్ స్పెషలిటీ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకు వస్తాను అని జీవన్ రెడ్డి చెప్పుకొచ్చారు. జగిత్యాల మున్సిపాలటీల్లో అమలు చేస్తున్న మాదిరిగానే తెలంగాణాలో చిరు వ్యాపారులకు తై బజార్ పన్ను రద్దు చేస్తామని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీకి మార్గదర్శకుడు.. దేశ వ్యాప్తంగా హిందూ, ముస్లిం, క్రైస్తవ అన్ని మతాలను ఏకం చేయడం కోసం భారత్ జోడో యాత్ర చేపట్టిన మహా నేత రాహుల్ అంటూ ఆయన కోనియాడరు. రాహుల్ గాంధీని విమర్శించే హక్కు ఎమ్మెల్సీ కవితకు లేదు.. కవిత ఎంపీగా ఉండి జగిత్యాలకు ఏం చేశావని జీవన్ రెడ్డి ప్రశ్నించారు. జగిత్యాలలో నేను చేసిన అభివృద్ధిని చూసి మంత్రి కేటీఆర్ నన్ను అనుసరించి సిరిసిల్లలో అభివృద్ధి చేస్తున్నారంటూ జీవన్ రెడ్డి పేర్కొన్నారు.

## తెలంగాణ పథకాలు సూపర్

- తెలంగాణ సంక్షేమ పథకాలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు
- ఛత్తీస్‌గఢ్‌లో ఇలాంటి ఒక్క పథకం లేదు
- పథకాలపై హర్షం వ్యక్తం చేస్తున్న ఛత్తీస్‌గఢ్ వాసులు

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్19:

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయి. ఇతర రాష్ట్రాల వాసులు కేసీఆర్ ) అమలు చేస్తున్న పథకాలను ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. తమ రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫమైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆదిలాబాద్ రూరల్ మండలం లోని తంతోలిలో జరిగిన బీఆర్ఎస్ ఎన్నికల ప్రచార సభకు వచ్చిన ఛత్తీస్‌గఢ్‌కు చెందిన గణేశ్ పటేల్ అనే కూలీ తెలంగాణ పథకాలపై ప్రశంసలు కురిపించారు. తమ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. మాది ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం రాజనందిగాం జిల్లా డొంగ్రగాం. మా రాష్ట్రంలో ఉపాధి లేక ఆదిలాబాద్ జిల్లాకు వలస వచ్చాం. రెండేండ్లుగా ఇక్కడే ఉంటూ డబుల్ బెడ్రూం నిర్మాణ పనులు చేస్తున్నాం. తెలంగాణ ప్రభుత్వం ప్రజల కోసం బాగా పనిచేస్తున్నది. మా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాల హామీలు ఇస్తున్నది. కూలీల పరిస్థితి దుర్భరంగా ఉంది. మాకు కేవలం రూ.300 కూలీ దొరుకుతది. ఇక్కడ రూ.800 కూలీ ఇస్తున్నరు. మా దగ్గర వృద్ధులకు కేవలం రూ.300 పించన్ ఇస్తున్నరు. తెలంగాణలో రూ.2,016 ఇస్తున్నరు. మా దగ్గర పేదింటి ఆడపిల్లల వివాహాలకు ప్రభుత్వం సాయం చేయదు. తెలంగాణ సర్కారు రూ.1,00,116 అందిస్తున్నది. దీంతో రైతులు, కూలీలు పనులు లేక తెలంగాణకు వలస వస్తున్నారు. ఛత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణకు వలసొచ్చి వివిధ ప్రాంతాల్లో ఉపాధి పొందుతున్న వారు దాదాపు 4 లక్షల నుంచి 5 లక్షల వరకు మంది ఉంటారు. ఇక్కడి ప్రభుత్వం రైతుబంధు కింద ఎకరాకు రూ.10 వేల పెట్టుబడి సాయం అందజేస్తున్నది. మా రాష్ట్రంలో గర్భిణులకు ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవమైతే డబ్బులు రావు. ఇక్కడ రూ.12 వేలు ఇస్తున్నారు. మా దగ్గర రవాణా వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంటది. రోడ్లపై సైకిల్ కూడా నడిపే పరిస్థితి ఉండదు. కాంగ్రెస్ అగ్రనేతలైన సోనియాగాంధీ, రాజీవ్‌గాంధీలను ఎవరూ నమ్మవద్దు. రైతులు ఎంతో కష్టపడి సాగు చేసిన పంటను మా వద్ద కోనేవారు ఉండరు. కరెంటు ఎప్పుడు పోతది. చీకట్లోనే ఉంటం.

## శతాబ్దానికి ఒకడు వస్తాడు

# కేసీఆర్ లాంటి నాయకుడు

- అలాంటి నాయకుడిని పొరపాటున కూడా వదులుకోవద్దు
- వికలాంగుల పెన్షన్ లబ్ధిదారుల కృతజ్ఞత సభలో కేటీఆర్

(నేటి ఫోకస్‌న్యూస్-హైదరాబాద్,అక్టోబర్19)

శతాబ్దానికి ఒకడు వస్తడు కేసీఆర్ లాంటి నాయకుడు.. అలాంటి నాయకుడిని పొరపాటున కూడా వదులుకోవద్దు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. కేసీఆర్, ప్రజలు మంచిగానే ఉన్నారని, మధ్యలో ఉన్న తెల్ల అంగీలు వేసుకునే రాజకీయ నాయకులతోనే సమస్య ఉందని ఓ పెద్దాయన చెప్పినట్లు కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన వికలాంగుల పెన్షన్ లబ్ధిదారుల కృతజ్ఞత సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. కేటీఆర్ ఏం చెప్పారంటే.. సిరిసిల్లలో శంకరయ్య అని ఓ పెద్ద మనిషి ఉంటడు. ఆయనను మొన్న అడిగిన.. ఎట్లున్నది సర్.. ఎలక్షన్లు వచ్చినవి కదా అని అడిగిన. ఆయన నవ్వుకుంటూ ఇట్ల చెప్పిండు. మీరు ఏం అనుకోరు కదా నేను చెప్తే అన్నడు.. నేనేం అనుకోనని చెప్పిన. సర్ నిజంగా చెప్తున్నా.. పైన కేసీఆర్ మంచిగనే ఉన్నడు.. కింద ప్రజలు మంచిగనే ఉన్నరు. ఆయనకు, వాళ్లకు లింకుంది. మధ్యల మీ తెల్ల అంగిలు వేసుకున్నోళ్లతోనే సమస్య ఉంది సర్ అని చెప్పిండు. రాజకీయ నాయకులతోనే, మధ్యల ఉన్నోళ్లతోనే సమస్య ఉంది సర్ అని చెప్పిండు. అలుగుడు గులుగుడు ఏమన్న ఉంటే



మీ దగ్గర్నే ఉన్నది తప్ప.. ప్రజల్లో ఏం లేదు సర్.. ప్రజలంతా మంచిగనే ఉన్నరు. ప్రజలు సుభిక్షంగా ఉన్నరు. రైతులు, మహిళలు, దివ్యాంగులు సంతోషంగా ఉన్నరు. కేసీఆర్ పరిపాలనలో అందరూ సంతోషంగా ఉన్నరు. ఏమన్న పంచాయితీ ఉంటే రాజకీయ నాయకుల్లోనే ఉంది. నాకు పదవి రాకపాయే అంటే, నాకు టికెట్ రాకపాయే అనే బాధ తప్ప వేరేది మాత్రం ఏం లేదు సర్ అని చెప్పిండు అని కేటీఆర్ వెల్లడించారు.ఈ మాట ఎందుకు చెప్తున్నాను అంటే.. రాజకీయాలు, ఎన్నికలు వస్తయ్ పోతయ్.. కానీ శతాబ్దానికి ఒకడు వస్తడు కేసీఆర్ లాంటి నాయకుడు. అలాంటి నాయకుడిని పొరపాటున కూడా వదులుకోవద్దు. మంచి చేసే ప్రభుత్వాన్ని పోగొట్టుకుంటే.. జేబులో ఉన్న కడక్ వంద రూపాయాల నోటును పారేసి, రోడ్డు మీదున్న చిల్లర ఏరుకునే బుద్ధి తక్కువ పని అయితది. జేబుల ఉన్న కడక్ వంద నోటును ఎవడైనా పారేసుకుంటారా..? కానీ కింద చిల్లర ఉందని ఏరుకుంటే ఏమైతది. ఇది, అది పోతది.. ఎటు కాకుండా నాశనమైతది అని కేటీఆర్ అన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరనున్న జిట్టా బాలకృష్ణా రెడ్డి

(నేటి ఫోకస్‌న్యూస్-హైదరాబాద్,అక్టోబర్19)

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఆ పార్టీ నాయకులు జిట్టా బాలకృష్ణా రెడ్డి శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నారు. మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ సమక్షంలో బాలకృష్ణారెడ్డితో పాటు ఆయన అనుచరులు గులాబీ కండువా కప్పుకోనున్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో రేపు ఉదయం 11 గంటలకు జరగనుంది. హైదరా బాద్ లో మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌తో కాంగ్రెస్ నేత జిట్టా బాలకృష్ణా రెడ్డి గురువారం ఉదయం భేటీ అయిన సంగతి తెలిసిందే.

## కాంగ్రెస్ సీట్లు సెంచరీ కొట్టిన ఆశ్చర్యపోనవసరం లేదు

### కోమటిరెడ్డి కీలక వ్యాఖ్యలు

(నేటి ఫోకస్‌న్యూస్-హైదరాబాద్,అక్టోబర్19)

70 సీట్లు అనుకున్నాం కానీ ఎప్పుడైతే కాంగ్రెస్ మేనిఫెస్టోని కేసీఆర్ కాపీ కొట్టారో అప్పుడు 75 అయిందని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మను తెలంగాణ ప్రజలు ఆదరిస్తారని తెలిపారు. రాహుల్ గాంధీ, ప్రియాంక విజభేరికి కాంగ్రెస్ సీట్లు పెరగడం ఖాయమన్నారు. కాంగ్రెస్ సీట్లు సెంచరీ కొట్టిన ఆశ్చర్యపోనవసరం లేదని అన్నారు. కేసీఆర్ కు సింగిల్ డిజిట్ అవుతుందని పరిషాన్ కావాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రూప్2 విద్యార్థిని ప్రవలిక కుటుంబాన్ని కలవలేకపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రవలిక కుటుంబానికి ఆర్థిక సహాయం చేస్తామని అన్నారు. ప్రవలిక కుటుంబాన్ని ఆదుకుంటామని, రూ.2లక్షల ఆర్థిక సహాయం కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని హామీ ఇచ్చారు. ప్రవలిక కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ప్రకటించాలని ప్రవలిక కుటుంబానికి కలిసేందుకు వెళుతున్నప్పుడు ప్రయాణం మధ్యలో ఆక్సిడెంట్ అయి ఇద్దరు యువకులు చనిపోతే వారిని కాపాడేందుకు నిలిచిపోవాల్సి వచ్చిందని దాని కారణంగా రామన్నకోటకు పోవడం జరిగిందని కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రుద్యోగులారా 45రోజుల ఆగండి.. తొందరపడొద్దు. ఆత్మహత్యలు కరెక్ట్ కాదని మీడియా ద్వారా నిరుద్యోగులకు కోమటి రెడ్డి సూచించారు. పదిఏళ్లు నిరుద్యోగ నరకాన్ని అనుభవించారు.. ఒక్క 45 రోజులు ఆగాలని సూచించారు. ఫీజు రీయంబెర్స్ మెంట్ లేదు. ఉద్యోగ నోటిఫికేషన్ లేదు. ఒక్క డిఎస్ సీ నోటిఫికేషన్ లేదు. సుమారు 70వేల మంది టీచర్లు రిటైర్ అయ్యారు. ఆరువేల స్కూల్లు మూతపడ్డాయని గుర్తుచేశారు. ఇవాళ టీఎస్‌పీసీ ఎగ్జామ్ కండెక్ట్ చేయలేనివారు లేరని అన్నారు. ఇలాంటి వారు రాష్ట్రాన్ని పాలించే హక్కువుందా? అని ప్రశ్నించారు. ప్రవలిక ఐదు పరీక్షలు రాసింది. పోలీసు ఆఫీసర్లుతో ఏం మాటలు చెప్పించారు? అని మండిపడ్డారు. ప్రేమ వ్యవహారంతోనే ఆత్మహత్య అని చెప్పించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ ఏమో రాజకీయం చేస్తున్నారు అందతా వేరే అంటున్నారు. ఉద్యోగం కాదు.. నీ మూలంగా చనిపోయిన ప్రవలిక మాక్కావాలి.. తెచ్చిస్తావా? అని ప్రశ్నించారు. ప్రవలికనే కాదు 32 మంది సర్పంచులు కూడా ఆత్మహత్యలు చేసుకున్నారు. దేశంలో ఎక్కడైనా సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారా? మొదటి రాష్ట్రం తెలంగాణ అని కోమటిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ క్యాడర్ బాగా ఉత్సాహంగా ఉన్నారు. కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు. మేము కొట్టుకుంటున్నామా.. వాళ్లు కొట్టుకుంటున్నారా? కోమటి రెడ్డి ప్రశ్నించారు. రేపు మా పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఐదు బీఆర్ఎస్ లు అయితాయని సంచలన వ్యాఖ్యలు చేశారు.

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...


# బాలయ్య యాక్షన్ సీన్స్‌తో థియేటర్ దద్దరిల్లాల్సిందే!

"అడవి బిడ్డ నేలకొండ భగవంత్ కేసరి ఈ పేరు శానా ఏళ్లు గుర్తుంటాది' అంటూ టీజర్‌తో విపరీతంగా ఆకట్టుకున్నారు నందమూరి బాలకృష్ణ. ట్రైలర్ అయితే మరో లెవల్ . గత చిత్రాల మాదిరి కాకుండా డిపరెంట్ లుక్, మ్యానరిజంతో కనిపించారు బాలయ్య. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించారు. ఇందులో కాజల్ కథానాయిక. శ్రీలీల కీలక పాత్ర పోషించింది. అర్జున్ రాంపాల్ ప్రతినాయకుడు. అనిల్ కామెడీకి బాలయ్య మాస్ ఎలిమెంట్స్ కలిస్తే థియేటర్ దద్దరిల్లిపోవాల్సిందే. భారీ అంచనాల మధ్య శుక్రవారం ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొచ్చింది. మరి ఈ చిత్రం ఎలా ఉంది.. సోషల్ మీడియాలో నెటిజన్లు ఏమనుకుంటున్నారు అన్నది చూద్దాం.

ఓవర్సీస్‌లో ప్రీమియర్ చూసిన కొందరు 'బ్రో ఐ డోంట్ కేర్'... సినిమా సూపర్‌హిట్ అని అభిప్రాయ పడుతున్నారు. ఇది టిపికల్ బాలయ్య స్టైల్ సినిమా కాదు. అలాగే అనిల్ తరహా కథ కూడా కాదు. దర్శకుడు తన ఫార్ములాను పక్కనపెట్టి డీసెంట్ కమర్షియల్ సినిమా తీశాడు. అయితే సినిమాలో కొన్ని ఐడియాలు, భావోద్వేగాలు వర్కవుట్ కాలేదు. యాక్షన పార్ట్‌కు మాత్రం మేజారిటీ ఓట్లు పడతాయి. యాక్షన సీన్స థియేటర్ దద్దరిల్లాల్సిందే" అని ఓ నెటిజన తన అభిప్రాయాన్ని రాసుకొచ్చాడు. సినిమాను తప్పకుండా ఎంజాయ్ చేయొచ్చు. కొత్త బాలయ్యను చూస్తాం, ఇంటర్వెల్ సీన అదిరింది అని మరో నెటిజన రాసుకొచ్చాడు.



# ప్రస్తుతానికి అలాంటి ఆలోచన లేదు

## :శృతిహాసన్



విశ్వనాయకుడు కమల్‌హాసన్ కూతురిగా సినిమాల్లో ఎంట్రీ ఇచ్చినా.. స్వతహాగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకుంది శ్రుతీహాసన్ అంతే కాదు సంగీత దర్శకురాలిగా గాయనిగా రాణిస్తూ, మల్టీ టాలెంటెడ్ పర్సన్ అనిపించుకుంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే శ్రుతీ తరచూ అభిమానులతో టచ్లో ఉంటారు. తాజాగా శ్రుతీహాసన్‌కు సంబంధించి ఓ వార్త నెట్టింట వైరల్ అవుతోంది. ఆమె రాజకీయ రంగం ప్రవేశంపై ఆసక్తికరంగా ఉందనే వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. అయితే ఈ విషయంపై పలు సందర్భాల్లో క్లారిటీ ఇచ్చిన సంగతి తెలిసిందే! తాజాగా మరోసారి ఇదే ప్రశ్న శ్రుతీకి ఎదురైంది. కోయంబత్తూర్‌లో ఓ వేదికపై మీడియాతో మాట్లాడుతుండగా ఓ విలేకరి రాజకీయాలపై ఆసక్తి గురించి ప్రస్తావించారు. దీనికి శ్రుతీ సమాధానమిచ్చారు. ప్రస్తుతానికైతే అలాంటి ఆలోచన లేదని చెప్పారు. సినిమా, నటన ఇవే తనకు ఆసక్తికర విషయాలని చెప్పారు.ప్రస్తుతం శ్రుతీహాసన్ తెలుగు, తమిళ, హిందీ భాషల చిత్రాలతో బిజీగా ఉన్నారు. ప్రభాస్ సరసన నటించిన 'సలార్' చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. అంతే కాదు 'ది ఐ' అనే హాలీవుడ్ చిత్రంలోనూ అవకాశం అందుకొంది శ్రుతి. దీని గురించి ఆమె మాట్లాడుతూ "భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న చిత్రమిది. అయితే నాకు చిన్న, పెద్ద సినిమాలనే తేడా లేదు. మంచి కథను ప్రేక్షకులకు అందించాలి. నటిగా అదే నా లక్ష్యం. తాజాగా నేను చేసిన మ్యూజిక్ ఆల్బమ్‌ను త్వరలో విడుదల చేస్తాను" అని శ్రుతీహాసన చెప్పారు.

# జూనియర్ ఎన్టీఆర్‌కు దక్కిన అరుదైన గౌరవం



ఆర్ఆర్ఆర్‌లో కొమురం భీమ్ పాత్రతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు యంగ్ టైగర్ ఎన్టీఆర్. ఇప్పుడు తారక్‌కు అరుదైన గౌరవం దక్కింది. ఆస్కార్ యాక్టర్స్ బ్రాంచ్‌లో సభ్యత్వం సాధించారు. నెట్టింటి ఈ వార్త వైరల్ అవుతోంది. అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్స్ అండ్ ఆర్ట్స్ కొత్త సభ్యులను ఎంపిక చేసింది. అందులో ఎన్టీఆర్ పేరును అధికారికంగా ప్రకటించింది. 'డెడికేషన్ కలిగిన నటీనటులు ప్రపంచవ్యాప్తంగా ఎంతోమందిని ఆకర్షించారు. తెరపై తన నటనతో అభిమానులను సొంతం చేసుకున్నారు. అద్భుతమైన నటనతో పాత్రలకు ప్రాణం పోశారు. అలాంటి గొప్ప నటీనటులను 'యాక్టర్స్ బ్రాంచ్'లోకి ఆహ్వానిస్తున్నాం' అని అకాడమీ ఇనస్టాగ్రామ్ వేదికగా పేర్కొంది. తారక్‌తోపాటు మరో నలుగురు హాలీవుడ్ నటులకు కూడా ఇందులో స్థానం కల్పించింది. దీంతో సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు తారక్‌కు అభినందనలు చెబుతున్నారు. ప్రస్తుతం ఎన్టీఆర్ 'దేవర'లో చిత్రంలో నటిస్తున్నారు. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నారు. రెండు భాగాలుగా ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. మొదటి భాగం ఏప్రిల్ 5న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఇందులో ఎన్టీఆర్ సరసన జాన్వీకపూర్ కథానాయికగా నటిస్తోంది. బాలీవుడ్ స్టార్ హీరో సైఫ్ అలీఖాన్ విలనగా కనిపించనున్నారు. దీనితో పాటు హృతిక్ రోషన్‌తో కలిసి 'వార్2'లో ఎన్టీఆర్ నటిస్తున్న విషయం తెలిసిందే!

# ప్రతీ సీన్‌ను ఆస్వాదిస్తున్నా..: విశాల్

మార్క్ ఆంటోనీ సూపర్ హిట్ సక్సెస్‌ను ఫుల్‌గా ఆస్వాదిస్తున్నాడు విశాల్. సినిమా సక్సెస్‌తో ఫుల్ జోష్‌మీదున్న ఈ టాలెంటెడ్ యాక్టర్ ప్రస్తుతం విశాల్ 34తో బిజీగా ఉన్నాడు. మేకర్స్ ఇప్పటికే విశాల్ 34 అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను షేర్ చేయగా.. చుట్టూ గన్స్, కత్తులు కనిపిస్తూ.. మధ్యలో స్టెతస్కోప్ ఉన్న లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. కాగా ఈ సినిమాకు సంబంధించిన ఏదో ఒక అప్‌డేట్ ఇస్తూ.. మూవీ లవర్స్‌లో జోష్ నింపుతోంది విశాల్ టీం. చివరి షాట్.. వర్షం రూపంలో దేవుడి ఆశీస్సులు అందించాడు. హరి సార్ డైరెక్షన్‌లో కరైకుడిలో సుదీర్ఘమైన రెండో షెడ్యూల్‌ను పూర్తి చేయడం జరిగింది. టీజర్, ఫస్ట్ లుక్ త్వరలోనే.. అంటూ లొకేషన్‌లో తీసిన స్టిల్‌ను షేర్ చేశాడు విశాల్. మొత్తానికి ఒకేసారి షూటింగ్‌తోపాటు టీజర్, ఫస్ట్ లుక్ న్యూస్ షేర్ చేసి అభిమానులను ఖుషీ చేస్తున్నాడు విశాల్. రీసెంట్‌గా తమిళనాడులోని తూతుకూడిలో విశాల్ 34 ఇంటెన్స్ క్లైమాక్స్‌ను షూట్ చేస్తున్నట్టు మేకర్స్ అప్‌డేట్ ఇచ్చారని తెలిసిందే. స్టంట్ మాస్టర్ కనల్ కన్నన్‌తో విశాల్ దిగిన స్టిల్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఒకే ఫోటోలో ముగ్గురు మల్టీ టాలెంటెడ్ డైరెక్టర్లతో నిలబడటం చాలా అరుదు .. ఎప్పటికీ గుర్తుంచుకోవాలి.. అంటూ సెట్స్‌లో సముద్రఖని, గౌతమ్ మీనన్, హరితో దిగిన ఫొటోను షేర్ చేయగా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అంతేకాదు మరో ప్రాజెక్ట్ తుప్పరివాలన్2 అప్‌డేట్ కూడా అందించాడు విశాల్. మాస్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న విశాల్ 34 చిత్రానికి హరి దర్శకత్వం వహిస్తున్నాడు. భరణి, పూజ సినిమాల తర్వాత హరి డైరెక్షన్‌లో విశాల్ నటిస్తోన్న మూడో సినిమా కావడం విశేషం. హరి డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రంలో ప్రియా భవానీ శంకర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. స్టోన్ బెంచ్ ఫిలిమ్స్-జీ స్టూడియోస్ బ్యానర్లపై సంయుక్తంగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి దేవీ శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు.

